

2లో

**ఎల్లమ్మ దేవాలయ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా**


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఆగష్టు : 05 మంగళవారం సంపుటి : 29 సంచిక : 179


# కన్నుల పండుగగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం

**– రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేల సమక్షంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం**





అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్ట్ 04): పట్టణం లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో గిద్దలూరు,కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని విధంగా వేలాదిమంది కూటమి శ్రేణుల కేరింతలతో, కన్నుల పండుగగా నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి,ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్.ఎమ్ కొండయ్య, యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు, దర్శి టీడీపీ నాయకులు కడియాల లలిత్ సాగర్, 2లో

## మంచినీటి దాహం తీర్చండి మహాప్రభో




అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 04): మండలం లోని ఇడుపూర్ గ్రామంలో హరిజనవాడలో గత మూడు నెలలుగా మంచినీళ్లు రావడంలేదని మహిళలు, గ్రామస్థులు దరిమడుగు గ్రామంలో సచివాలయం వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, బూత్కమిటీ కన్వీనర్ తొలిచూరి అల్లూరయ్య లు రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్య దర్శి సుధారాణి కి ఆదేశాలు జారీ చేశారు. అలాగే అగ్ని 24టాక్స్ లో కథనం వచ్చింది. దీంతో 2లో

## పేదల ఆరోగ్యం విషయంలో రాజకీయాలు వద్దు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్ 04):ఎక్కడైనా రాజకీయాలు చేయవచ్చుని పేద ప్రజల వైద్య ఆరోగ్య విషయంలో ప్రభుత్వ వైద్యశాలలో రాజకీయాలకు తావు లేకుండా వైద్యశాల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో మొట్టమొదటిసారిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అనారోగ్య కారణాలతో వైద్యశాలకు హాజరైన రోగులను ఇంజక్షన్లు,మందులు,రక్తపరీక్షల నిమిత్తం బయటకు పంపుతున్నారని ఇది సక్రమమైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ వైద్యశాల అంటేనే ఉచితంగా వారి సమస్యలను పరిష్కరించాలని దివంగత వైఎస్ఆర్ అందుకే వైద్యానికి పెద్దపీట వేసినట్లు దానికి అనుగుణంగా జగనన్న సైతం పేద ప్రజల ఆరోగ్య విషయంలో అనేక పథకాలను ప్రవేశపెట్టారు అన్నారు. అలాగే ముఖ్యంగా ఏరియా వైద్యశాలలో ఎముకల వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడం, వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయకపోవడం వలన గత కొద్ది నెలలుగా అనేకమంది రోడ్డు ప్రమాద బాధితులు మృతి చెంది ఉన్నారని అటువంటి పరిస్థితులు మరో తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఇప్పటికే డిఆర్సి,జడ్పీ సమావేశంలో సైతం ప్రశ్నించిన కూడా ఫలితం లేకపోయిందన్నారు. ముఖ్యంగా వైద్యశాలలో ఉచితంగా అమలు చేస్తున్న భోజన కాంట్రాక్టర్ స్థానికంగా ఉండేలా చూడాలని వైద్యశాలకు హాజరైన వారికి రెండు పూటలా సక్రమమైన భోజనం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. వైద్యశాలలో పూర్తిస్థాయిలో వైద్యులు ఉన్నప్పటికీ సక్రమమైన సదుపాయాలు లేకపోవడం వలన రోగులు హాస్పటల్లో గుర్తించడం లేదని ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి ప్రాణాలు కోల్పోవడంతో 2లో

## ఎల్లమ్మ దేవాలయ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,కొనకనమిట్ల (ఆగస్ట్ 04): మండలం లోని ఇరసలగుండం గ్రామంలో శ్రీ నాగులరపు ఎల్లమ్మ దేవాలయ ప్రతిష్టా మహోత్సవం లో గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నా రాంబాబును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పాల్గొన్న స్వామీజీ, అన్నా రాంబాబు ను ఆశీర్వదించారు.

## కన్నుల పండుగగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి ...

రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మొదటగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. రాష్ట్ర గేయం తో సభను ప్రారంభించారు.గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బైలడుగు బాలయ్య యాదవ్, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పూనూరు భూపాల్ రెడ్డి లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు సభను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని ఓర్చుకోలేక వైసిపి నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ కార్యక్రమాలు చేసుకుంటూ తిరుగుతున్నారని, పశ్చిమ ప్రకాశం ప్రాంతానికిహామాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తే ఈ ప్రాంత రెడ్లు ఇంకా జగన్ జపం చేయటంసిగ్గుచేటు అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి తీవ్రంగా విమర్శించారు.కులం ఒక పూట కూడా అన్నం పెట్టదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అశోక్ రెడ్డి అని అన్నారు. మార్కాపురం జిల్లాగా సాధిస్తామని పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి వెలిగొండప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామన్నారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ నాసిరకం మద్యాన్ని విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో వైసిపి చలగాటం ఆడుకున్నదని, మద్యం కుంభకోణంతో కట్టలు కట్టలుగా డబ్బులు దొరుకుతున్నాయని అన్నారు. మద్యం కుంభకోణంలో సూత్రదారులు, పాత్రదారులు చట్టం నుండి తప్పించు కొలేరన్నారు.పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో విద్యుత్ సమస్యలకుపరిష్కారం చూపించేందుకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్లకురాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలియచేశారు.సభ అనంతరం రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, మార్కెట్ యార్డ్ చైర్మన్లకు వేద పండితుల ఆశీర్వచనాలు, ముస్లిం మత పెద్దలు, ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ ఇన్చార్జ్ లు, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు,సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ఎన్డీయే కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచినీటి దాహం తీర్చండి మహాప్రభో

మొదటి పేజి తరువాయి ...

వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి రెండు రోజుల్లో సమస్య క్లియర్ చేస్తానని హామీ ఇచ్చారు.ఇడుపూరు సర్పంచ్ వెన్న మహేశ్వరిసుబ్బారెడ్డి వెంటనే స్పందించి ప్రజల నీటి సమస్య తీర్చేందుకు బోర్ మోటార్ తెప్పించి నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుని ప్రజల నీటి సమస్యను తీర్చారు.దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## పేదల ఆరోగ్యం విషయంలో రాజకీయాలు వద్దు

మొదటి పేజి తరువాయి ...

పాటు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు.అభివృద్ధి కమిటీ సభ్యులుగా మందుల ఆది శేషు,పాత్లావత్ బాలు నాయకులను అధికారికంగా ప్రకటించారు. నూతనంగా ఎంపికైన సభ్యులు వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఎంపికైన అభ్యర్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించి వైద్యశాలలో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని సమస్యలు ఎదురైతే వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఎముకలు విభాగంలో సీఎం మిషన్ శస్త్ర చికిత్స థియేటర్ కు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటు మరో 10 తీర్మానాలను అవలంబించి వాటికి కమిటీ ఆమోదం తెలిపింది. అనంతరం నూతనంగా ప్రభుత్వ వైద్యశాలకు మంచోరమైన 108 అంబులెన్స్ ఆయన ప్రారంభించారు.అలాగే పూర్తిస్థాయిలో సదుపాయాలు కలిగిన మరొక అంబులెన్స్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. వైద్యశాల మార్చురీకు తన సొంత నిధులతో ఫ్రీజర్ బాక్స్, మృతి చెందిన మృతదేహాలను వారి నివాసాలకు పంపేందుకు వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం వైద్యశాలలో నెలకొన్న సమస్యలపై ఆయన చర్చించారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరి డాక్టర్ యాదిద్య, డాక్టర్ ముబీన, డాక్టర్ రాంజీ నాయక్ లతోపాటు ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, సర్పంచ్ రామవత్ అరుణబాంఐ, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పర్తి చిన్న ఓబుల రెడ్డి లతో పాటు స్థానిక నాయకులు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేత డాక్టర్ ఏలూరి

అగ్ని న్యూస్,హైదరాబాద్ (ఆగస్ట్ 04): భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో ఘనంగా నిర్వహించిన గురు వందనం చ్ఛాత్ర అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువుల సేవలను స్మరించుకుంటూ వారికి ఘన సత్కారం చేశారు.అలాగే విద్యార్థులకు అభినందనలు తెలిపి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్. ఏలూరి రామచంద్రారెడ్డి దత్తాత్రేయని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్. ఏలూరి మాట్లాడుతూ శాసనసభ, లోకసభ, గవర్నర్ పదవుల్లో ప్రజలకు అహర్నిశలు సేవలందించిన బండారు దత్తాత్రేయ రాజకీయ జీవితంలో ఒక అజాతశత్రువుగా, అందరికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. నిత్య ప్రజా సేవకుడిగా నిబద్ధతగల నేతగా ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## స్నేహాభిమానం చాటిన పూర్వ విద్యార్థులు



– మిత్రుని భార్యకు 10 వేల ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్ 04): ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 1979–81 సంవత్సరం లలో ఇంటర్మీడియట్ చదివిన సన్నె పోగు జార్జి అను మా మిత్రుని భార్యకు గత సంవత్సరం నుంచి ఒక కిడ్నీ చెడిపోయి నందు వలన డయాలసిస్ చేయించి ఉన్నాడు. ఇతడు ఏ ఆధారం లేకుండా ఇబ్బంది పడుతున్నాడు.తన మిత్రులు,కుటుంబీకుల సహాయంతో జీవనం సాగిస్తున్నాడు.తన భార్యకు అనారోగ్య పరిస్థితుల వలన చాలా ఇబ్బందులకు గురి అయాడు.ఈ విషయమును గమనించి అదే కాలేజీలో ఇంటర్మీడియట్ చదివిన 1976–78 నుండి 1980–82 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవ సందర్భంగా జార్జికి రు.10000 ల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ మేము గత నెల జులై 27 వ తేదీన గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించాం. అందులో మా మిత్రులలో ఎవరికైనా అనారోగ్యపరమైన సమస్యలున్న లేక ఆర్థిక సమస్యలున్న వాటిని పరిశీలించి వారికి మా మిత్రులకు తోచినంత సహాయమును అందించవలెనని దూర ప్రాంతంలో నివసించుచున్న ఎం.అమానుల్లా బేగ్ , సుబ్రహ్మణ్యం, కే.కాశిరెడ్డి తదితరులు నిర్ణయించినారు. అందులో భాగంగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా మా మిత్రుడు సన్నెపోగు జార్జి భార్య కు షుగరు బిపి, కిడ్నీ బాధిత అనారోగ్యమునకు కావల్సిన వైద్య ఖర్చులకు గాను రు. 10,000 లు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు అయిన పి. రామసుబ్బయ్య,యక్కలి భాగ్యారావు, జ్యోతి ప్రసాద రావు, సూరె వెంకటస్వామి,బంటు రవికుమార్, జ్యోతి సీతమ్మ,ఎస్ యం డి ఖాసీం, తుమ్మలపల్లి కోట సుబ్బారావు, తాళ్లపల్లి శ్రీనివాసరావు, షేక్ అతహర్ భాష, జార్జి పాల్గొన్నారు.

# 9వ బ్లాక్ లో తల్లిపాల వారోత్సవాలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్4): తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం 9,10వ బ్లాకులలో లక్ష్మీ చెన్నకేశవ నగర్ లోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీసూపర్వైజర్ కే రవికుమారి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం వల్ల తల్లి బిడ్డల అనుబంధం పెరగడంతో పాటు ఐక్యూ, వ్యాధి,రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ పుట్టగానే మొదటగా వచ్చే పాలను ముర్రుపాలంటారని తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా ఉపయోగంగా ఉంటుందని తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా అరికట్టడంలో ఇది సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్4): స్థానిక మూడో వార్డు లోని డ్రైవర్స్ కాలనీకి నీటి సౌకర్యం కల్పించాలని, పైప్ లైన్,బోరు ను  వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ నీటి సమస్యతో కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నీటి సౌకర్యం లేకపోవడంతో రోజువారి కూలీ పనులు సైతం నీటి కోసం మానుకొని వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అనేకమార్లు అధికారులకు సమస్య విన్నవించుకున్న పరిశీలించడం తప్ప సమస్య పరిష్కారం కావడంలో అధికారులు, ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని పైపులైను నీటి బోరును వెంటనే ఏర్పాటు చేయాలని, అప్పటివరకు నీటిని ప్రజలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు  పి.రూబెన్, ఎస్కే నన్నేసా, ఎస్.కె మహబూబ్బాషా, శారా, ఎస్ రవి, ఎస్.కె రఫీ, ఎస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి కే పి కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్4):  పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాల సోమవారం పునఃప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లను పునః ప్రారంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సకల నరసింహులు అన్నారు. ఎస్ వి కే పి  కళాశాలకు వంశపారంపర్య అధ్యక్షులుగా యక్కలి శ్రీనివాసరావు, యక్కలి కాశీ విశ్వనాథం వ్యవహరిస్తున్నారన్నారు. మార్కాపురంలో  శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్ అండ్ సైన్స్ కామర్స్ కళాశాల ( ఎస్.వి.కే.పి కళాశాల)ను కలిసి 1967 లో ప్రారంభించారన్నారు. అప్పటినుంచి ఎస్ వి కే పి కళాశాలలో విద్యనభ్యసించిన కళాశాల పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించా రన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లను పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ ప్రాంతంలోనీ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ల కోసం కళాశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు రామడుగు కోటేశ్వరరావు, పెనుగొండ కేశవరావు, ఫిజికల్ డైరెక్టర్, ఇన్చార్జి ప్రిన్సిపల్ మిరియాల నాసరయ్య, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, రిటైర్డ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# వరి పంటకు బీమా చెల్లించుటకు ఈనెల 15 వరకు అవకాశం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్4): రైతులు తాము వేసిన పంటలకు వారే భీమా చెల్లించుకోవాలి అని గతంలోలా ప్రభుత్వం పంటలకు భీమా చెల్లించదని ఈ విషయాన్ని రైతులందరూ గమనించి గడువు తేదీలోగా పంటలకు భీమా చెల్లించాలని వ్యవసాయ అధికారి కె. నీరజ తెలిపారు.సోమవారం పంటల భీమాలు చెల్లింపులపై మండలంలోని ఆమనిగుడిపాడు, వాదంపల్లి గ్రామాలలోని  గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి ప్రస్తుతం సాగు చేస్తున్న  పత్తి పంటలను వ్యవసాయ అధికారి నీరజ క్షేత్రస్థాయిలో సందర్శించి మాట్లాడుతూ జూలై 31 తో ఇప్పటికే కొన్ని పంటల భీమా ప్రీమియం చెల్లించుటకు గడువు ముగిసిందని, వరి పంటకు ఆగస్టు15 చివరి తేదీ అని మరొకసారి రైతులకు ఫసల్ బీమా ప్రీమియంల గురించు వివరించారు. 2025 ఖరీఫ్ సీజన్ లో పీఎం.ఫసల్ బీమా యోజన   ద్వారా వరి, కందులు, మిరప, నువ్వులు, జోన్న, మినుము పంటలు, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి  పంటకు ప్రీమియం చెల్లించుకోవాలని వివరించారు. ఐసిఐసిఐ లోన్బార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కుచెల్లించిన రైతులు పంట భీమకు అర్హులు అవుతారనీ తెలిపారు. సాగు చేసే ప్రతి ఒక రైతు  పంట వేసిన సర్టిఫికేట్ గ్రామ వ్యవసాయ సహాయకుల నుంచి తీసుకొని ప్రీమియంలు చెల్లించాలని అని వివరించారు. సాగు చేసే ప్రతి ఒక్క రైతు తప్పకుండా ఈ.పంట నమోదు చేయించుకొవలెను. ఈ.పంట నమోదు చేపించుకున్న పంటలకు మాత్రమే చెల్లించిన బీమా ప్రీమియంలు వర్తిస్తాయి. ఈ పంట నమోదు లేకుండా బీమా ప్రీమియం చెల్లించిన అటువంటి రైతులకు పీఎం.ఫసల్ బీమా యోజన వర్తించదు అని వివరంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. నీరజా, ఏ ఈ ఓ టి. పొట్టయ్య, డి.ధనేశ్వర్ నాయక్, వి ఏ ఏ కె. మంత్రు నాయక్,వి హెచ్ ఏ తిరుపతి, రైతులు పాల్గొనడం జరిగినది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

## ఆగస్ట్ 6 న పుల్లల చెరువు లో



# బాబు షూ్యరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్4): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పర్యవేక్షణలో పుల్లలచెరువు మండల కేంద్రంలో బాబు షూ్యరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం ఆగస్ట్ 6న మండల కేంద్రంలో జరుపనున్నట్లు వైసీపీ పుల్లలచెరువు మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోను రీకాల్ చేసే లక్ష్యంతో జరుగనుందనీ కార్యక్రమంలో మండల వైసీపీ శ్రేణులు, నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు,వైసీపీ కార్యకర్తలు, భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని చెప్పి జనాన్ని మోసం చేసిన జగన్

– మార్కాపురం ఎమ్మెల్యే కందుల



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్4): సోమవారం గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో గిద్దలూరు, కంభం ఏ ఏం సి చైర్మన్లుగా బైలడుగు బాలయ్య యాదవ్, పూనూరు భూపాల్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ... గతంలో వైసీపీ ప్రభుత్వం పూర్తి కాని వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేసి ప్రజలను మోసం చేశారని,2019 ఎన్నికలలో మార్కాపురం నూతన జిల్లా చేస్తామని హామీ ఇచ్చి అమలు పరచకపోగా... అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శలు చేస్తూ... రైతులను, ప్రజలను రెచ్చగొడుతున్నారని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.సంక్షేమం – అభివృద్ధి సమభావం తో అభివృద్ధి చేస్తున్న ఎన్ డి ఏ కూటమికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. త్వరలో మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లాగాను, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం దేనని తెలియజేశారు.

## రాజంపల్లి కేంద్రీయ విద్యాలయంలో తృతీయ సోపాన్ శిబిరం ముగింపు





అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఆగస్ట్4):రాజంపల్లి కేంద్రీయ విద్యాలయంలో ఆగస్టు1 నుండి4 వ తేదీల వరకు నిర్వహించిన తృతీయ సోపాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది.నాలుగు రోజుల శిక్షణా శిబిరంలో మొత్తం నాలుగు రోజుల పాటు నిర్వహించి విద్యార్థులకు విస్తృత ప్రయత్నాలు, నైపుణ్య పరీక్షా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రాంతీయ శిక్షణా కార్యక్రమాల కింద జరిగిన ఈ కార్యక్రమం, స్కౌటింగ్ డ్యూటీ, ప్రథమ చికిత్స పరిచయం పొందనివి మొదలైన అంశాలను సమగ్రంగా కవరు చేసింది .ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్ శిబిర ముగింపు వేడుక తుది రోజు నిర్వహించి విజేతలకు ధన్యవాదాలు, సర్టిఫికేట్‌లు, గుర్తింపులు ఇచ్చారు.స్కౌటింగ్ కార్యకలాపాలలో విద్యార్థులు సదా శాలీనం,బృంద శక్తి, సామరస్యంతో పాల్గొన్నారు.ఈ శిబిరం ద్వారా విద్యార్థులు తృతీయ సోపాన్ నిర్దిష్ట నైపుణ్యాలను మెరుగు పర్చడం, ప్రఖ్యాతి సాధించే స్థాయికి చేరడం దృష్ట్యా రూపొందించబడి ఉంది. ట్రేడ్ స్కిల్స్, సదవహారులపై ఉన్న నైపుణ్య పరిచయాలు, ఆధునిక మార్గదర్శకతలపై అనుసరణతో విద్యార్థులు మరింత ప్రగతి సాధించడానికి ఇది దోహదపడింది.పైనీరింగ్ ప్రాజెక్టు నిర్మాణం, విభిన్న నైపుణ్య పరీక్షల లో అధికారులు ముందుండి, జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షా విధానాలతో అనుభవాన్ని సంతరించుకున్నారు.తృతీయ సోఫాన్ స్కౌట్స్ అండ్ గైడ్ క్యాంపు పాల్గొన్న వివిధ పాఠశాల విద్యార్థులను, స్కౌట్స్ గైడ్స్ లకు కె.వి.రాజంపల్లి ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్ ధన్యవాదాలు తెలిపారు.

# బి సి వర్గాలకు పెద్దపీట వేసిన పార్టీ టీడీపీ




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్4):పట్టణంలో స్థానిక మార్కెట్ యార్డులో గిద్దలూరు కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం అనంతరం స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బి సి వర్గాలకు వెన్నుముకగా బిసి వర్గాలకు పెద్దపీట వేసిన పార్టీ అని తెలిపారు.మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు లోకేష్ సారథ్యంలో మేమందరం నడుస్తున్నామని,అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఆపన్న హస్తంగా సీఎం చంద్రబాబు నాయుడు నిలిచారని అన్నారు.అమ్మకు వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్న వారి ఖాతాలో డబ్బు చెల్లించారని,దీపం పథకం కింద ప్రతి సంవత్సరం ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించిన ఘనత ఒక కూటమి పార్టీకే దక్కుతుందన్నారు.ఆగస్టు 15వ తేదీ మహిళా మూర్తులకు ఉచితంగా బస్సు సౌకర్యం కూడా కల్పించబోతున్న ఏకైక పార్టీ టిడిపి కూటమి పార్టీ మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్ 4):నియోజకవర్గ పర్యటనలో భాగంగా కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డితో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో కలిసి రూ. 243 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు, బెస్తవారిపేట పట్టణంలో రూ. 1.83 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,డోలా బాలవీరాంజనేయ స్వామి లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

## బండి సంజయ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన జీవి రెడ్డి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగస్ట్ 4): ఢిల్లీలో పార్లమెంట్ స్టడీ టూర్ లో భాగంగా హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని బీజేపీ యువమోర్చా,రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్,ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి జీవి రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. చాలా సమయం ఇచ్చి ఆంధ్రాలో బిజెపి బలోపేతానికి, యువ తకు ఉండే అవకాశాల గురించి, సలహాలు, సూచనలను బండి సంజయ్ చెప్పడం జరిగిందని, ఇలాంటి నాయకుని కలవడం చాలా గర్వంగా ఉందనీ జీవి రెడ్డి తెలిపారు.



# ఎల్లమ్మ సేవలో అగ్ని అధినేత





అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్4): మండలంలోని దరిమడుగు గ్రామంలో పల్లెబోయిన వారు ఎల్లమ్మ కొలుపులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్ మెన్ పల్లెబోయిన గురవయ్య,బిజినెస్ మ్యాన్ అరవింద్ ఇరువురు అగ్నిఅధినేత రామకృష్ణ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కడియాల వెంకటేశ్వరాచారి,గుమ్మ నాగార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన జగన్ సర్కార్




– మంత్రి గొట్టిపాటి రవికుమార్

అగ్ని న్యూస్, గిద్దలూరు ( ఆగష్టు 04): నాసిరకం మద్యాన్ని విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో వైసిపి చెలగాటం ఆడుకున్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. సోమవారం గిద్దలూరు లో నిర్వహించిన మార్కెట్ యార్డు చైర్మన్ ల ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.మద్యం కుంభకోణంతో వారి వద్ద కట్టలు కట్టలుగా డబ్బులు దొరుకుతున్నాయని అన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో విద్యుత్ సమస్యలు పరిష్కారం చూపేందుకు నూతన సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నాం అని అన్నారు.



# వెలుగొండ ప్రాజెక్టు మూడు దశాబ్దాలైనా పూర్తి కాకపోవడం చాలా బాధాకరం



## – ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి
## – ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలి
## – ఆలోచన పరుల వేదిక ప్రతినిధి ఏబీ. వెంకటేశ్వరరావు డిమాండ్

అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 04): వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశం ప్రజలకు వర ప్రసాదిని అయిన శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించి మూడు దశాబ్దాలు కావస్తున్నప్పటికీ పూర్తికాకపోవడం అత్యంత బాధాకరమని ఆలోచన పరుల వేధిక ప్రతినిధి విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఏబీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలోచన పరుల ప్రతినిధుల బృందం సోమవారం పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించింది. అందులో భాగంగా గొట్టిపడియ గ్యాప్పు అనంతరం దోర్నాల మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద ఉన్న సొరంగ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. స్థానిక ప్రెస్ క్లబ్ లో  ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అతితక్కువ నిధులతో కొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తరమైన ప్రాజెక్టు అని అన్నారు.ఫస్టుజ్ క్రింద 2వేల కోట్లు రెండవ ఫేజ్ క్రింద మరో 2500 కోట్లు కేటాయిస్తే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 20 లక్షల మందికి డ్రింకింగ్ వాటర్ అందడంతో పాటు ప్రకాశం ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి కడప జిల్లాల్లోని 82 మండలాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన అన్నారు. 5 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తి అయ్యే ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల ఎందుకు తాత్సారం హిస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఇలాగే నత్తనడకన సాగితే ఎప్పటికి పూర్తి అవుతుందో అర్థం కాదని ఆయన అన్నారు. 3 లక్షల కోట్ల రూపాయలతో బడ్జట్ను ప్రవేశపెట్టే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయలను ఈ ప్రాజెక్టు కేటాయించడం పెద్ద సమస్య కాదని అన్నారు. ఒకవేల నిజంగా నిధుల కొరత ఏమైనా ఉంటే వరల్డ్ బ్యాంక్ నుంచి కానీ, ఇతరత్రా సంస్థల నుంచి కానీ అప్పు తీసుకొచ్చి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. 2010 సంవత్సరంలో గొట్టిపడియ, సుంకేసుల, కాకర్లలో గ్యాప్ల నిర్మాణం పూర్తయ్యాయని అన్నారు. ప్రాజెక్టు పూర్తికాకపోవడంతో నిర్మాణానికి ఖర్చుపెట్టిన దబ్బులన్నీ కూడా వృధాగా పోయినట్లేనని ఆయన అన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా జరిగి వుంటే ఈ పాటికి ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు మరోవైపు రాష్ట్ర జీడీపీ కూడా పెరిగే దానికి అవకాశం ఉండేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పదేపదే పేర్కొంటుందని, ఈ ప్రాంతంలో నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తే ఒక్కో ఎకరానికి ఒకరు చొప్పున ఐదు లక్షల మందికి ఉపాధి చూపించినట్లుగా ఉండేదని ఆయన విశ్లేషించారు. పశ్చిమ ప్రకాశంలో భూ గర్భ జలాలు పూర్తిస్థాయిలో అడుగంటి పోవడంతో బోర్ల ద్వారా వస్తున్న నీటిని సేవించడం ద్వారా ఫ్లోరైడ్ సమస్యతో ఈ ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నల్లమల రిజర్వాయర్ను ఈ ప్రాంతానికి దేవుడిచ్చిన వరంగా భావించవచ్చని ఈ ప్రకృతి కొండల మధ్యన గ్యాప్లను నింపడం ద్వారా అత్యంత సుందర ప్రాంతంగా ఉంటుందని ఆయన అన్నారు.

పశ్చిమ ప్రకాశంలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో జీవనోపాధి కోసం ఈ ప్రాంతంలోని వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం అలవాటుగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వలసలను నివారించాలన్న, ప్రజల ఆర్థిక స్థితిగతులు జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుందని ఆదిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని ఆలోచనపరుల ప్రతినిధి, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో మాటలు కాకుండా చేతల్లో చూపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పాలకవర్గాలు మారుతున్నాయే తప్పా ఈ ప్రాంత ప్రజల జీవనగమనంలో ఏ మాత్రం మార్పు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో పాలక పక్షాలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాలకు నేటికీ ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయకపోవడం దారుణమని విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం స్వర్గీయ పూలసుబ్బయ్య, గుజ్జుల యలమందారెడ్డిల నేతృత్వంలో పెద్ద ఎత్తున పోరాటాల ఫలితంగానే ప్రాజెక్టు రూపురేఖలు దిద్దుకుందని అన్నారు.ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కోరుతూ 2003 సెప్టంబర్ మాసంలో నాటి సీపీఐ ఉద్యమంలో తాను కూడా ఈ ప్రాంతంలో 15 రోజుల పాటు పాదయాత్రలో పాల్గొన్నానని అన్నారు. క్రిష్ణ, గోదావరిల నుంచి కొన్ని లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో వృధాగా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు నీటి సమస్యతో అన్ని ప్రాంతాలు తల్లడిల్లి పోతున్నాయని అన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు తక్షణం ఐదు వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి పూర్తి చేయాలని సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రైతు సేవా సంఘం అధ్యక్షులు భవాని ప్రసాద్, ప్రతినిధులు ఎన్ చక్రవర్తి, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, అందె నాసరయ్య, టీసీ హెచ్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)